RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 228 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ శనివారం, ఆగష్టు 09, 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :228 Rangareddy Editor: Ganji Venkatesh Saturday, August 09, 2025 Pages:8 Price: 3/-

## మహిళలకు సిఎం రేవంత్ రాఖీ శుభాకాంక్షలు

హైదరాబాద్,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు- మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని అన్నారు. గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరా క్యాంటీ-న్లు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని అన్నారు. అక్కా చెల్లెల్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజా పాలన సాగిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.



## భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు

- అప్రమత్తంగా ఉండాలి సిఎం ఆదేశం
- పొంగిప్రవహిస్తున్న మూసీ నది
- ఈదులవాగులో కొట్టుకు పోతున్న ద కారును కాపాడిన స్థానికులు

హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):

హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ మిగతా 3 లో

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల



- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిట్ విచారణతో ఒరిగేదేమి లేదు
- సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్

హైదరాబాద్,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మ-రోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉ ఒదన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు.

కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ మిగతా 3 లో

## షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

- స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి

న్యూఢిల్లీ,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):



ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు- తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా మిగతా 3 లో



## బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

బెంగళూరు,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):

ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూర-ులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన మిగతా 3 లో

## చౌకబారువిమర్శలపై క్షమాపణలు చెప్పాలి

### బండి సంజయ్‌కు కెటిఆర్ హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):




ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహ-ారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీ-సులు పంపుతానని హెచ్చరించారు.ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని విమర్శించారు.

## సృష్టి కేసులో ఇద్దరు కెజిహెచ్ డాక్టర్లు

- తవ్వినకొద్దీ బయట పడుతున్న అక్రమాలు

హైదరాబాద్,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):



'సృష్టి' ఫెర్టిలిటీకేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య మిగతా 3 లో

## 10న బిజెపిలో చేరుతున్నా: గువ్వల

హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):



భాజపా సిద్ధాంతం, లక్ష్యం నచ్చే ఆ పార్టీలో చేరనున్నట్లు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయానికి వెళ్లిన ఆయన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో భేటీ-అయ్యారు. అనంతరం మిగతా 3 లో

## ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

- పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



హైదరాబాద్,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిఆదేశించారు. అవ-సరమైన అనుమతులపై మిగతా 3 లో

## కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం



- ప్రతి పథకం వెనకా కమిషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

హనుమకొండ,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని మిగతా 3 లో

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

- సిఎస్‌ను కోరిన హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

- బిసి బిల్లుపై ఇరుపార్టీలకు కాంగ్రెస్ సవాల్
- తాజా రాజకీయాలపై సర్వత్రా ఆసక్తి

హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):

పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటంబం భరించకోలేక పోతున్నది. అందుకే తరవాత తమదే అధికారం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సర్కార్‌ను విధానాల పరంగా కాకుండా వ్యక్తిగతంగా విమరశలకు దిగుతున్నారు. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత సొంత రాజకీయాలు వంటి విషయాలు కెసిఆర్‌ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రధానంగా ఈ రెండు మిగతా 3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపినట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు.

ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది.

మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

# మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

- భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు

**వాషింగ్టన్,ఆగస్ట్8(పద్మక్రాంతి):** భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం



విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు. అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

# భారత్ వ్యూహాత్మక అడుగులు

- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ
- తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ

**మాస్కో,ఆగస్ట్8(పద్మక్రాంతి):** గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు



7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు-ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు. మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ- కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్-రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

## ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

**తిరుమల,ఆగస్ట్8(పద్మక్రాంతి):** శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు.




భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం డేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్టాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

## నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం

**న్యూఢిల్లీ,ఆగస్ట్8(పద్మక్రాంతి):** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికిఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉపసంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దీవాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రిటైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

మొదటి పేజీ తరువాయి

పార్టీల మధ్య అవగాహన ఉందన్న ప్రచారం జోరు పెంచింది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది. ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. బిసి రిజర్వేషన్ల విషయంలో బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బిజెపికి దగ్గర కావడానికి బిఆర్ఎస్ యత్నించిందని కవిత కూడా సంచలన ఆరోపణలు చేసింది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి. ఇకపోతే ఎమ్మెల్యేల అనర్హతపై బిఆర్ఎస్ పట్టుబడుతోంది. మూడునెలల సమ-యం ఇవ్వడంతో దీనిని గట్టిగా ప్రచారం చేస్తోంది. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి. అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది. కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గతంలో కెటిఆర్, హరీష్ రావుల ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదే క్రమంలో సుప్రీం తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి నిప్పులేనిదే పొగరాదు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక సందర్భం లేకుండా ఇలాంటి వార్తలు రావు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి పొత్తు చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధంగా లేరు. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. తెలంగాణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని కెటిఆర్ చెబుతున్నారు. తెలంగాణ ఉన్నంతవరకు గులాబీ జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందని కూడా ఎదురుదాడి చేస్తున్నారు. విలీనం లేదా పొత్తు కుదిరితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ..ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం.. అలాంటి పరిస్థితి రాదని.. కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని, పొత్తులకు కూడా దూమని అంటున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా



జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

మొదటి పేజీ తరువాయి

బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు- బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు- బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

# షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ-అయ్యారు. తాజాగా మోడీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి

మొదటి పేజీ తరువాయి

త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పా-రు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు- చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సు లతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ.2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రా-జెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ.750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు

రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# సృష్టి కేసులో ఇద్దరు కెజిహెచ్ డాక్టర్లు

విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ- ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు- సమాచారం. మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు- తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు- వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు.

# 10న బిజెపిలో చేరుతున్నా: గువ్వల

మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 10న భాజపా రాష్ట్ర చీఫ్ రామచందర్‌రావు సమక్షంలో తాను ఒక్కడినే ఆ పార్టీలో చేరుతానని చెప్పా-రు. అచ్చంపేటలో ఎవరు ఎన్ని సభలు, సమావేశాలు పెట్టుకున్న తనని ఏమీ చేయలేరని వ్యాఖ్యానించారు.

బీజేపీలో గువ్వల చేరికను రాంచందర్ రావు అధికారికంగా ప్రకటించారు. గువ్వల ఈనెల 10వ తేదీన కమలం పార్టీలో చేరనున్నారు. ఆయనతోపాటు- మరికొంతమంది బీఆర్ఎస్ నాయకులు కూడా బీజేపీలో చేరే అవకాశం కనిపిస్తోంది. బీఆర్ఎస్‌ను గువ్వల బాలరాజు వీడిన తర్వాత ఆ పార్టీపై సంచలన ఆరోపణలు చేశారు. తనను చంపుతానంటూ వేలాది ఫోన్లు వచ్చాయని, ఇంత జరిగినా బీఆర్ఎస్‌లో ఎవ్వరూ తనను పట్టించుకోలేదని బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఫామ్ హౌస్ కేసులో వంద కోట్లకు అమ్ముడు పోయానంటూ తనపై అబాండాలు మోపారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల ప్రకారమే తనకు ఇచ్చిన రోల్‌ను ఫాంహౌస్‌లో పోషించానని, ఆ విషయం పార్టీ పెద్దలకూ తెలుసని వెల్లడించారు.

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమ-యం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా? అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## చెంగిచర్లలో ఘనంగా "త్రిధ కిచెన్" ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న చామకూర మల్లారెడ్డి,బి.ఆర్.ఎస్ నేతలు





**మేడిపల్లి,ఆగస్టు 08,పద్మక్రాంతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన "త్రిధ కిచెన్" ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బోడుప్పల్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్, కౌడి పోచయ్య,బోడుప్పల్ బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ పీర్జాదిగూడ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.భోజన ప్రియులకు స్వచ్ఛమైన,రుచికరమైన,ఆహార పదార్థాలను అందిస్తూ అంచలంచెలుగా వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, హోటల్ నిర్వాహకుల బంధుమిత్రులు,కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## పర్వతాపూర్‌లో ఘనంగా "శ్రీ పోచమ్మ తల్లి" విగ్రహ పునఃప్రతిష్ఠ

ప్రత్యేక పూజలు నిర్వహించిన చామకూర మల్లారెడ్డి,జక్క వెంకట్ రెడ్డి





**మేడిపల్లి,ఆగస్ట్ 08,పద్మక్రాంతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది.ఈ పవిత్ర వేడుకలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు బొడిగె ఉదయ్ రాజ్ గౌడ్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,దర్గా దయాకర్ రెడ్డి,జావేద్ ఖాన్,యూత్ అధ్యక్షులు ప్రభు,యాసారం శ్రీనివాస్,కిరణ్ గౌడ్,మీసాల కృష్ణ,శ్రీనివాస్,పాశం నరేందర్ రెడ్డి, కిరణ్ నాయక్,అమర్ పటేల్, అంజి తదితరులు పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోచమ్మ దేవాలయ ప్రాంగణం భక్తుల హర్షధ్వనులతో మార్మోగింది.

## కొట్ర గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు...





**పద్మక్రాంతి, ఆగస్టు 08, (కల్వకుర్తి ప్రతినిధి):** నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం పోరాడి అమరుడైన పండుగ సాయన్న జయంతి వేడుకలను వెల్దండ మండలం కొట్ర గ్రామంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు.

గ్రామపంచాయతీ ప్రధాన కూడలిలో పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు.పండుగల సాయన్న చిత్రపటాన్ని ట్రాక్టర్ పై డీజే చప్పుల మధ్య ఊరేగింపు చేశారు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బొల్లు బాలకృష్ణ. జెసిబి మల్లేష్. తావిటి జంగయ్య. ప్రవీణ్. రాజు. కొండల్. తిరుపతయ్య. శేఖర్. శ్రీను.యువకులు పెద్ద ఎత్తున ఉన్నారు.

## కల్వకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మేకల రాజేందర్



**పద్మక్రాంతి, ఆగస్టు 08, కల్వకుర్తి ప్రతినిధి ):** కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఎన్నికల అధికారులు భావండ్ల వెంకటేష్. మేకల వెంకటేశం. భావాండ్ల శ్రీను.క్యామ మల్లేష్.పున్న సురేష్ .ఆధ్వర్యంలో మేకల రాజేందర్. నీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శిగా మాకం రమేష్.కోశాధికారిగా గంజి ప్రసాద్. కల్వకుర్తి పట్టణ మాజీ అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు. భావండ్ల మధు. ఆధ్వర్యంలో కమిటీని నియమించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మేకల రాజేందర్ మాట్లాడుతూ. పద్మశాలి సంఘం సమాజానికి అవసరం పడే విధంగా పని చేస్తానని.రాజకీయాలకు అ తీతంగా అందరూ సహకరించాలని కోరారు.




## తాండ్ర,పోతేపల్లి మధ్యలో పౌల్ట్రీ ఫాములు నిర్మించొద్దని గ్రామస్తుల నిరసన....

**పద్మక్రాంతి, ఆగస్టు 08,(కల్వకుర్తి ప్రతినిధి) :** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర, పోతేపల్లి,లింగారెడ్డి పల్లి గ్రామాల పరిధిలో పౌల్ట్రీ ఫాములు నిర్మాణాలు చేయకూడదని గ్రామస్తులు ధర్నాకు దిగారు. దాదాపుగా 60 ఎకరాల విస్తీర్ణంలో పౌల్ట్రీ ఫామ్ లు కట్టడంతో కోళ్ల పెంపకం ద్వారా అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు,అధికారులు వెంటనే పౌల్ట్రీ ఫామ్ లకు అనుమతులు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వావిళ్ళ సంజీవ్ యాదవ్, కాయితి సాయిరెడ్డి,బొల్లి ఈశ్వరయ్య,ఆంజనేయులు, అలీ, వావిళ్ళ వెంకటమ్మ, రాజశేఖర్,రంగయ్య, మల్లేష్ మరియు గ్రామస్తులు నిరసన కార్యక్రమంలో ఉన్నారు.

## పీర్జాదిగూడలో "టర్ఫ్ & ట్రీట్ "స్పోర్ట్స్ హబ్ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,జక్క వెంకట్ రెడ్డి





**మేడిపల్లి,ఆగస్టు 08,పద్మక్రాంతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో క్రికెట్,ఫుట్బాల్,పికిల్‌బాల్ క్రీడలలో ఆధునిక శిక్షణ ఇచ్చేందుకు "టర్ఫ్ %డ% ట్రీట్ " స్పోర్ట్స్ హబ్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,నాయకులు జావేద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు,కిరణ్ గౌడ్, కిరణ్ నాయక్,మీసాల కృష్ణ,అంజి తదితరులు పాల్గొని నిర్వాహకులు పాలపు శేఖర్,పాలపు జగదీష్,ఎం రేవంత్,ఎస్ అనురాగ్ లకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులకు,యువకులకు చదువుతోపాటు క్రీడారంగంలో తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి క్రీడా ప్రాంగణాలు చాలా అవసరమని, మంచి ఆరోగ్యానికి,మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ముఖ్య అతిథులు అన్నారు.

## యాదగిరి గుట్టలో దేవి ఆమ్మవారికి విశేష పూజలు.

- శ్రీ సాయి బాబా మందిరంలో వరలక్ష్మి వ్రతాలు



**పద్మక్రాంతి, యాదగిరిగుట్ట:** శ్రావణమాస శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా యాదగిరిగుట్టలోని పాతగుట్ట గుట్ట రోడ్డులోని శ్రీ షిరిడి సాయి బాబా ప్రసిద్ధి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం వరలక్ష్మి దేవిని ఆహ్వానించే అద్భుతమైన రోజని ఆరుట్ల రాఘవచార్యులు తెలిపారు. శుక్రవారం వ్రతాలు, నోములు,



పూజలు చేయడం వలన సుఖ సంతోషాలతో ఉండవచ్చని సకల సౌభాగ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. శ్రావణ శుక్రవారంన వరలక్ష్మీ వ్రతం చేయడం ఆనవాయితీ, ఇది స్త్రీలు ఆచరించే ముఖ్యమైన వ్రతం అని అన్నారు. శ్రావణ మాసంలోని ఐదు శ్రావణ శుక్రవారాలు వచ్చాయి. ప్రతి ఏటా మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం చేయడం అనవయితీ. ఈ ఏటా రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం చేయడం విశేషంగా భావించవచ్చాన్నారు. శ్రావణ మాసానికి ఉన్న విశిష్టత ఇంతా అంతా కాదు. శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతం, మంగళ గౌరీ వ్రతం వంటి ముఖ్యమైన పూజలు జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జూలై లేదా ఆగస్టులో లక్ష్మీ దేవికి పూజలు చేయడం వలన విశేష ఫలితాలను పొందవచ్చని ఆచారం. శ్రావణమాసంలో వచ్చే వ్రతాలు, నోములు, పూజలు చేయడం వలన సంతోషంగా ఉంటారని సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఆలయ అర్చకులు ఆరుట్ల రాఘవచార్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉదయం రూ చార్జి 30 సాయంత్రం చార్జీ రూ.50

- పురుషులకు ఆర్టీసీ రాఖీ పండుగకు ఆఫర్.
- ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ప్రయాణికుల విమర్శ..

మహిళలకు ఉచితం చేసి పురుషులపై భారం అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం






**పద్మ క్రాంతి, ఆగస్టు 8 (కల్వకుర్తి ప్రతినిధి )** రాఖీ పండుగ వేళ పురుషులపై ఆర్టీసీ పెనుబారం మోపింది శుక్రవారం ఉదయం నార్మల్గా ఉన్న ఆర్టీసీ చార్జీలు సాయంత్రం కల్లా అమాంతంగా పెరిగి పోయాయి దీంతో ప్రయాణికులు ప్రభుత్వంపై మండిపడ్డారు.ఓ వ్యక్తి కల్వకుర్తి నుంచి వెల్దండ ఉదయం రాగ ఆర్టీసీ బస్సులో రూ. 30 చార్జి తీసుకున్నారు.అదే వ్యక్తి తిరిగి కల్వకుర్తికి సాయంత్రం వెళుతుండగా రూ. 50 చార్జి తీసుకోగా ఇదేమిటని కండక్టర్ ప్రశ్నించగా రాఖీ పండుగ సందర్భంగా ప్రభుత్వం రేట్లు పెంచిందని మేమేం చేయలేమని జవాబు ఇచ్చారు.దీంతో ప్రయాణికుడు కంగుతిన్నాడు మహిళలకు ఉచితం అంటూ పురుషులపై ఇలా చార్జీలు మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ మండిపడ్డారు.రాఖీ పండుగ వేళ అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములు బహుమతిలిస్తే ప్రభుత్వం పురుషులకు చార్జి మోపీ బహుమతి ఇచ్చిందా అంటూ ప్రశ్నించారు.ప్రజలు దీన్ని గమనించాలని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి



**పద్మక్రాంతి, ఆగస్టు 8(యాచారం):** మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలగమళ్ల ప్రశాంత్ (నాని) వివాహ వేడుక కు బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,సుఖ సంతోషాలతో జీవితం కొనసాగించాలి అని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కొంగళ్ళ జోగిరెడ్డి,మాజీ వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...

**పద్మక్రాంతి, ఆగస్టు 8 (కల్వకుర్తి ప్రతినిధి):** వంగూర్ మండల కేంద్రానికి చెందిన బండపల్లి కృష్ణ 36 సం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు.

విషయం తెలుసుకున్న వంగూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేనేపల్లి గణేష్ రావు.మాజీ సర్పంచ్ అక్కి లావణ్యఎల్లాగౌడ్.మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలనికోరుతూ 5. వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేయడంజరిగింది.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాధమోని బాలస్వామి గౌడ్.బండపల్లి జంగయ్య.దామోదర్. ఎల్లికంటి మురళిమధు.రమేష్, కమలాకర్.బండపల్లి భాస్కర్.శివకుమార్. శ్రీశైలం, కోటయ్య. శ్రీశైలం.రవి. తదితరులు ఉన్నారు.

## హైమాస్ట్ విద్యుత్ దీపాలు ప్రారంభం.

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి.





**పద్మక్రాంతి, ఆగస్టు 08, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :** ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఇంద్రా నగర్,5 వ వార్డులో స్వంతడబ్బులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ప్రారంభించారు.

అనంతరం బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 5 వ వార్డులో ఇంటింటికి తిరిగి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలను గెలిపించాలని కోరారు. అమరచింత మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల దినోత్సవంలో పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ దేవాలయం పూజలు చేశారు.అమరచింత లోని హిందూ స్మశానవాటికలో స్వంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ ని ప్రారంభించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు, అమరచింత, నర్వ మండల అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్సులు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు, భూత్ లేవల్ అధ్యక్షులు, బీజేపీ పదాదికారులు, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ దేవేందర్ యాదవ్

జంగోనిగూడ పృద్వి కాలని హనుమాన్ దేవాలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు

అంజయ్య యాదవ్ చేతులమీదుగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**నందిగామ, 8 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి ):** నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ జంగోని గూడా పృద్వికాలనిలోని హనుమాన్ దేవాలయ మొదటి వార్షికోత్సవం, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేతుల మీదుగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి రైతులు ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ దేవేందర్ యాదవ్,కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు తుమ్మల జగన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

## ఘనంగా సక్సెసెస్ ద స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో

# ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**పద్మక్రాంతి, ఆగస్టు08, తలకొండపల్లి**

తలకొండపల్లి ఆత్మీయ అనుబంధాల వేడుక రక్షాబంధన్ అని కరెస్పాండెంట్ జి. రాజేందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు జి. తిరుపతయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చంద్రధన గ్రామంలోని సక్సెసెస్ ద స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలోని శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టించుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు రాఖీ పండుగ సందర్భంగా పాఠశాలలో బోర్డు పైన వినూత్నంగా డిజైనింగ్ వెసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జి.రాజేందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు జి.తిరుపతయ్య గౌడ్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. రాఖీ పండుగ సోదరీ సోదరుల ప్రేమానురాగాలకు ప్రతీక అని, రక్షాబంధన్ పండుగను ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ అని , అన్నదమ్ముళ్లు అక్కాచెల్లెల్లు





ఒకరినొకరు రక్షగా ఉండేందుకు రక్షాబంధన్ నిర్వహిస్తారని తెలిపారు.ప్రతి స్త్రీలో సోదరిని చూసే దృక్పథం భారతీయ సంస్కృతిలో ఉన్నదని, సోదరి తన సోదరుని క్షేమం కోసం రాఖీ కట్టుకుంటారని భావాన్ని వివరించారు. రక్షా బంధన్ అంటే అందరూ సోదరులు అన్నదమ్ములకు అక్క చెల్లెలు అనుకుంటారు కానీ మన పురాణాల ప్రకారం మొట్టమొదటి సారిగా శశిదేవి దేవేంద్రుడికి రక్ష కట్టిందన్నారు. శివాజీ మహారాజు యుద్దానికి వెళ్లేటప్పుడు తన కుల గురువైన భవాని మాత దగ్గర రాఖీ కట్టుకున్నారని తెలిపారు. ద గ్రేట్ అలెగ్జాండర్ ప్రపంచాన్ని జయించిన వ్యక్తి భారత దేశానికి రాఖీలు కడుతున్న విద్యార్థినులు

చేతిలో వచ్చి పురుషోత్తముని చంపబోయేముందు అలెగ్జాండర్ ప్రియురాలు వచ్చి పురుషోత్తముని చేతికి రాఖీ కట్టిందని అప్పుడు సోదరి భావంతో ప్రాణ బిక్షపెట్టి నేను నీకు రక్షనువ్వునాకు రక్షఅని చెప్పాడని గుర్తు చేశారు. విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టి నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అంటూ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలోని కరెస్పాండెంట్ జి. రాజేందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు జి.తిరుపతయ్య గౌడ్, ఉపాధ్యాయులు అనూష, కె. స్వప్న, కృష్ణవేణి, లిట్టి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి, పి.ఎం.పి క్లినిక్ లు తనిఖీ

– రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ యెగ్గన శ్రీనివాస్

**రామకృష్ణాపూర్ ఆగస్టు 8(పద్మక్రాంతి):**



రామకృష్ణాపూర్ పట్టణం లో శుక్రవారం రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ యెగ్గన శ్రీనివాస్ ఆర్ఎంపి, పీ ఎం పీ క్లినిక్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం క్లినిక్ లో ఉన్న మందులను, ఇంజక్షన్లు, ల్యాబ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అంతకుమించిన వైద్యం చేయరాదని స్థోమతకు మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ నీ గెలిపించాలి.



**పద్మక్రాంతి, ఆగస్టు 8, ఊర్కొండ:**

మండల కేంద్రంలోని ఇప్పప్పాడు గ్రామంలో రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పరిపాలించారు. ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపియాలని కోరారు. ఈకార్యక్రమంలో పాలమూరు జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి,మండల అధ్యక్షులు కే.రాజేంద్ర గౌడ్, మండల సీనియర్ నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులపై కేసులు.

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 8,(పద్మక్రాంతి ప్రతినిధి ):**

సామాజిక మాధ్యమాల్లో ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా అనుచిత పోస్టులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు,రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాబోయే



గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగలా సందర్భంగా జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్,వాట్సాప్, గ్రూపులో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా,ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూప్ అడ్మిన్ ని బాధ్యుడిగా చేస్తూ ఫార్వర్డ్ చేసిన వారి పైన కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు.సామాజిక మాధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్ళపైన ప్రత్యేకంగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. కావున ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం పరిశీలిస్తుంటారని తెలిపారు. లేని వార్తలను ఉన్నట్లు, సృష్టించి ఇతర పత్రికల పేర్లను వాడుతూ సోషల్ మీడియాలో షేర్ చేసిన, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు క్రియేట్ షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టు చేసిన,ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజల అత్యవసర సమయాల్లో పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670551కి లేదా డైల్ 100కి సమాచారం అందించాలని తెలిపారు. ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా,సమాజానికి వ్యతిరేకంగా ఎటువంటి ఫొటోస్ మరియు వీడియోస్ పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బీసీలను రాజ్యాధికారంలోకి రాకుండా కుట్రలుచేస్తున్న అగ్రవర్ణాలు.

**బీసీ సంక్షేమ సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో వెల్లడి.**



**పద్మక్రాంతి, ఆగస్టు 8, ఉర్కొండ:**

ఉర్కొండ మండల కేంద్రంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ హాజరై మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి ఇప్పటికీ 78 సంవత్సరాలు పూర్తవుతున్న అనాదిగా బీసీలను అణచివేస్తూ రాజ్యాధికారంలో, వివిధ రంగాల్లో బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బీసీలు ఒకే తాటిపై ఉండి కులాలకు అతీతంగా పోరాడి అన్ని రంగాలలో హక్కులు కల్పించే విధంగా ముందుకు సాగాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో రాష్ట వ్యాప్తంగా బీసీలే ఎక్కువ ప్రజా ప్రతినిధులుగా గెలుపొందాలని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం చేయాలని సూచించారు. ఈసమావేశంలో కానుగుల జంగయ్య, మేకల శ్రీనివాస్, ఓర్సు ఆంజనేయులు,రాజేందర్ గౌడ్,గోవింద,శ్రీనివాస్,సుదర్శన్,మాజీ సర్పంచి తిమ్మనపల్లి నాగరాజు,బ్రహ్మచారి, రేపని శ్రీనివాస్, మాదారం యాదయ్య, రాచకొండ గోపి, జమ్మల శివశంకర్, దయ్యాల శివకుమార్, తిమ్మనపల్లి శివుడు, ముత్యాలు రాజు యాదవ్,జమ్ముల జంగయ్య, జుట్టుపల్లి ఆంజనేయులు పలు గ్రామాల బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు .

# వరదల నుండి పీర్జాదిగూడకు మోక్షం ఎప్పుడు?

**వరద నీటిలో బిక్కు బిక్కుమంటున్న పీర్జాదిగూడ ప్రజలు**

**110 కోట్ల ఎస్ఎన్ డి పి ప్రాజెక్టు ఏమైనట్లు?**

**అధికారులకు అక్రమ వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు**

**వరదల నుండి శాశ్వత పరిష్కారం చూపాలి**

**- పీర్జాదిగూడ వెస్ట్ బీజేపీ అధ్యక్షుడు, రాంపల్లి యాదగిరి గౌడ్**



**మేడిపల్లి,ఆగస్టు 08,పద్మక్రాంతి:**

భారీగా కురుస్తున్న వర్షాలతో పీర్జాదిగూడ లోని పలు కాలనీలో జలమయమై ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఏండ్లు గడుస్తున్న వరదల నుండి విముక్తి లభించక, వర్షం పడిందంటే చాలు పిల్ల పాపలతో బిక్కు బిక్కుమంటూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలు అయ్యాయి,అందుకు తోడు అధికారుల పని తీరుతో పీర్జాదిగూడ ప్రజల వరద కష్టాలు, ఆస్తి నష్టాలతో అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ వెస్ట్ బిజెపి అధ్యక్షుడు రాంపల్లి యాదగిరి గౌడ్ విష్ణు పూరి కాలనీలో పర్యటించి వరద బాధితులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణుపురి కాలనీవాసులు వరద కష్టాలు వారణాతీతమని,ప్రజా ప్రతినిధుల బాధ్యత రాహిత్యం,మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి ఇది ప్రత్యక్ష సాక్ష్యమని,వరదలు వచ్చినప్పుడు మాత్రం అధికారులు హడావుడి చేయడం,తర్వాత సమస్యను వదిలేయడం పరిపాటిగా మారింది. పీర్జాదిగూడ కార్పొరేషన్ లో వరద సమస్య శాశ్వత పరిష్కారానికి సుమారు 110 కోట్లతో ప్రారంభించిన ఎస్ ఎన్ డి పి ప్రాజెక్టు పనులు ఏమైనట్టు?ఆ డబ్బులు ఎవరి జేబులోకి వెళ్లినట్టు? ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు సమాధానం చెప్పాలని యాదగిరి గౌడ్ డిమాండ్ చేస్తున్నారు.అధికారులకు అక్రమ వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ, ప్రజా సమస్యలపై లేదని,కనీసం వరద నీటిని తొలగించే చర్యలు కూడా చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వరదలో





మునిగిన ప్రజలకు పాల ప్యాకెట్లు,అన్నం పొట్లాలు,బిస్కెట్ ప్యాకెట్లు ఇవ్వడం కాదని ప్రజలకు వరదల నుండి శాశ్వత పరిష్కారం చూపాలని, మున్సిపల్ అధికారుల తీరు ఇలాగే ఉంటే భారతీయ జనతా పార్టీ తరపున మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని నిరసన ధర్నా నిర్వహిస్తామని రాంపల్లి యాదగిరి గౌడ్ అన్నారు.

## అన్నా, చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షాబంధన్: ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.

**పద్మక్రాంతి, ఆగస్టు 8, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**



అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతిరూపం రక్షా బంధన్ అని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. మమతానురాగాలకు, ప్రేమానురాగాలకు ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందన్నారు. సంస్కృతి, సాంప్రదాయ విలువలకు,పవిత్రతకు,సోదర ప్రేమ పటిష్టతకు నిదర్శనంగా, విజయానికి సంకేతమన్నారు. గత ఎన్డీఏ ప్రభుత్వంలో మహిళా సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు.

# మొక్కలు నాటటంతో పాటు నీరందించి కాపాడుకోవాలి



**వన మహోత్సవంలో విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హితవు.**

**పద్మక్రాంతి ఆగస్టు 08 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

ప్రతి విద్యార్థి తాను నాటిన మొక్కకు ప్రతి రోజు క్రమ పద్ధతిలో నీరు పోసి పెంచాలని రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ కోరారు. మీరు నాటే చిన్న మొక్కనే రేపటికి మహా వృక్షమై సమాజానికి ఫలాలను, ఆక్సిజన్ అందిస్తుందన్న సత్యాన్ని విద్యార్థులు గ్రహించాలని చెప్పారు. శుక్రవారం కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలో గల ఆదిత్య హైస్కూల్లో నిర్వహించిన 'వన మహోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేది పచ్చదనమే అన్నారు. అడవులు వృద్ధి చెందింతే ప్రకృతి రమణీయత ఉట్టిపడుతుందని, బస్తీలు, కాలనీలో చెట్లు పెరిగితే వాయు కాలుష్యాల భారీ నుంచి మనిషిని రక్షింస్తుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి బోజనం ఏలా చేస్తారో నాటి మొక్కకు కూడా రెండు పూటల నీటి అందించాలని చెప్పారు. మీరు నీళ్లు సేవిస్తారు కాదా..? మరి మొక్కకు మీ వంతుగా ప్రతి రోజు నీళ్లు పోస్తారా..? అని ఆయన విద్యార్థులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాఠశాల చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్, కరస్పాండెంట్ సంకూరి జయప్రకాష్, డైరెక్టర్లు అనితా రామకృష్ణ, వి. శిరీష, ప్రిన్సిపల్ ఎనగాండ్ల కృష్ణారెడ్డి తదితరులతో కలసి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రాంతాల పెద్దలు ఎద్దుల మాదవరెడ్డి, సుధాకర్ గౌడ్, కళ్లెం అంజయ్య, ఎస్. స్వామి గౌడ్, అంజనీగౌడ్, మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. ధనంజయ్, బిఆర్ఎస్ నాయకుడు కొంపల్లి జగదీష్, స్థానికులు గోపాల్, రాము, గోపి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దయిపల్లిలో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు.

- పెద్దాయిపల్లిలో ఇదివరకే మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్.
- నవోదయ మంజూరుకు ఎంపీ డీకే అరుణ సహకారం: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**పద్మక్రాంతి, ఆగష్టు 8, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**



నవోదయ పాఠశాలను జడ్చర్ల నియోజకవర్గం లోని పెద్దాయిపల్లిలో ఏర్పాటు చేయడానికి ఎంపీ డీకే అరుణ సహకరించారని మిడ్జిల్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. పెద్దయిపల్లిలో రూ.150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడంతో పాటు, మహబూబ్‌నగర్ జడ్చర్ల మధ్య ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం విద్యారంగంలో వేగంగా అభివృద్ధి జరుగుతున్నదానికి నిదర్శనమన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మహా సంపర్క్ అభియాన్ లో బీజేపీ ఇంటింటి ప్రచారం.



**మహేశ్వరం, ఆగస్టు 8 (పద్మక్రాంతి ప్రతినిధి):**

మహేశ్వరం బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా, ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు టి.యాదిశ్ ఆధ్వర్యంలో బిజెపి మహా సంపర్క్ అభియాన్లో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమం చేపట్టారు. కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు బస్వ పాపయ్య గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అంత్యోదయ లక్ష్యంతో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల గురించి ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం మండల ఎన్నికల కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి అయిల్ల యాదయ్య గౌడ్, బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్, దేశ్యా నాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి యాదయ్య, నాయకులు నందిశ్వర్, శ్రవణ్, రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, బీజేవైఎం నాయకులు, బూత్ అధ్యక్షులు,

## జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మంగీలాల్.

**వికారాబాద్, ఆగస్టు 8, (పద్మక్రాంతి ప్రతినిధి):**



వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్ శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను పూలబొకేతో మర్యాద పూర్వకంగా కలిశారు. మంగీలాల్ వరంగల్ హనుమకొండ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన ఆయన వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వచ్చారు.

# చట్టబద్ధ,రాజ్యాంగబద్ధ సంస్థల నిర్వీర్యాన్ని వ్యతిరేకించాలి: సిపిఎం.



**వికారాబాద్, ఆగస్టు 8, (పద్మక్రాంతి ప్రతినిధి):**

చట్టబద్ధ,రాజ్యాంగబద్ధ సంస్థల నిర్వీర్యానికి పాల్పడుతున్న బీజేపీ విధానాలను దేశ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు బీహార్ రాష్ట్రంలో ఓటర్ సవరణ జాబితాకు వ్యతిరేకంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా అంబేద్కర్ బొమ్మ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అర్హులైన 65 లక్షల మంది ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించడాన్ని ప్రజలు వ్యతిరేకించాలన్నారు. కుల,మత ప్రాతిపదికగా ఓటర్ల తొలగింపు రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. బీహార్ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటూ, స్థానికంగా ఉపాధి పొందుతున్న ప్రజలను ఓటరు జాబితా నుండి తొలగించడం అన్యాయం అన్నారు. 65 లక్షల మందిని ఓటర్ జాబితా నుండి తొలగించడంపై అత్యున్నత న్యాయస్థానం సైతం అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, బిజెపి ఎన్నికల కమిషన్ అడ్డం పెట్టుకొని తన నియంతృత్వాన్ని కొనసాగించడం దారుణమన్నారు. బీహార్ రాష్ట్రంలో ప్రజల వ్యతిరేకతను దృష్టి మరల్చడానికి, సమస్యల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించడానికి అర్హులైన వారిని ఓటర్ జాబితానుండి తొలగించడం దుర్మార్గమన్నారు. ఎన్నికల కమిషన్ ను అడ్డుపెట్టుకొని బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని విమర్శించారు. బిజెపి అధికారం దక్కించుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తుంది అని తెలియజేయడానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి రామకృష్ణ, బుగ్గయ్య,సుదర్శన్, నవీన్, ఉప్పలి మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపి రఘునందన్‌కు బెదరింపులు

- సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్

**హైదరాబాద్,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):**



బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రంలోగా చంపేస్తామని హెచ్చరించారు. ఆయనకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఆరోసారి. తాజాగా 9404348431 నెంబర్ నుంచి ఫోన్ వచ్చినట్లు- పోలీసులకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్ముంటే కాపాడు కోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

# పిజేటీఎయులో బీసీ సెల్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**పద్మక్రాంతి ఆగస్టు 08 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజేటీఎయు)లో పరిపాలనా భవనంలో బీసీ సెల్ ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, పిజేటీఎయు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ల సమక్షంలో బీసీ సెల్ ఆఫీసర్ ఇన్ ఇన్చార్జ్ గా నియమితులైన ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్. దామోదర రాజుని పొన్నం ప్రభాకర్ లాంచనంగా కుర్చీలో కూర్చుండబెట్టారు. ఉదయం పరిపాలన భవనానికి వచ్చిన పొన్నం ప్రభాకర్ తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ల చిత్రపటాలకి నమస్కారం చేసి ఘన నివాళులర్పించారు. బీసీ సెల్ ని ప్రారంభించిన అనంతరం రాజేంద్రనగర్ కళాశాలకి అనుబంధంగా ఉన్న అకడమిక్ బ్లాక్ లోని సెమినార్ హాల్ ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. తర్వాత విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశమయ్యారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఇదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ అన్ని శాఖలు, విద్యాసంస్థల్లో బీసీ సెల్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. బీసీ సెల్ ల ఏర్పాటు ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. అందరి ఉజ్వల భవిష్యత్తు కోసం తాము చేస్తున్న ఈ పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కొంతమంది స్వార్థం కోసం ఈ ప్రక్రియను అడ్డుకోవద్దని సూచించారు. ఈ రిజర్వేషన్ వల్ల విద్యార్థులు, ఉద్యోగులకి చాలా ప్రయోజనం జరుగుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు కొత్త వంగడాలు, పరిజ్ఞానం, సాంకేతికతను అందించడానికి శాస్త్రవేత్తలు కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వానికి వ్యవసాయం ప్రాధాన్యత అంశమన్నారు. రాష్ట్రమంత్రి వర్గం అంతా వచ్చి విశ్వవిద్యాలయం వేదికగా రైతు భరోసా నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వ్యవసాయ కళాశాలలు, పరిశోధన స్థానాలకు వెళ్లేందుకు రైతులు, విద్యార్థులకు అవసరమైన రవాణా ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థుల స్కాలర్ షిప్ ల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానన్నారు. వెస్ట్రన్ సిడ్నీ విశ్వవిద్యాలయంతో కలిసి పిజేటీఎయు డ్యూయల్ డిగ్రీ అందించడం గొప్ప ముందడుగు అని మంత్రి అభినందించారు. ఆ ఒప్పందంలో భాగంగా యూజీ, పీజీ విద్యార్థులకు కొంత శాతం ఆర్థిక సాయం అందించే అంశాన్ని పూర్తి సానుకూలంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ బీసీ సెల్ మౌలిక వసతులకి 10 లక్షల రూపాయల తోడ్పాటు అందిస్తారని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.ఎంతో అనుభవం, పట్టుదల ఉన్న అల్దాస్ జానయ్య నేతృత్వంలో విశ్వవిద్యాలయం మంచి అభివృద్ధి పథాన సాగుతుందని దేశ, విదేశాల్లోని అధునాతన విజ్ఞానం రైతులకు చేరవవుతుందని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం ఏర్పాటైన 60 ఏళ్లకి ఉపకులపతిగా బీసీ వ్యక్తి నియమితులవడం, బీసీ సెల్ ఏర్పాటు చేయడం హర్షదాయకం అని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. భారతదేశం విభిన్న వర్గాల, కులాల సమాహారం అని అందరూ అందరి అభివృద్ధికి కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ బీసీ సెల్ ఏర్పాటు వల్ల విశ్వవిద్యాలయంలోని బీసీ ఉద్యోగులు, విద్యార్థులకు మేలు జరుగుతుందని నిరంజన్ అన్నారు. బీసీ సెల్ ఏర్పాటు పట్ల ప్రకాష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఉపకులపతి జానయ్య బాగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పాలన సాగిస్తుందని ఉపకులపతి అల్దాస్ జానయ్య అన్నారు. ప్రజాస్వామిక స్ఫూర్తి, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం ప్రధాన అంశాలుగా రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి గారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని తమ విశ్వవిద్యాలయంలో అందరి సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. పాలకమండలి ఏకగ్రీవంగా బీసీ సెల్ ఏర్పాటుకు అంగీకరించిందని వివరించారు. విద్యార్థులకు డ్యూయల్ డిగ్రీ అందించే ఉద్దేశంతో వెస్ట్రన్ సిడ్నీ విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. యూజీలో 40 మందికి, పీజీలో 10 మందికి ప్రవేశాలు కల్పిస్తున్నామని వారి ఫీజుల చెల్లింపులకి ఆర్థిక సాయం అందించవలసిందిగానూ, అదేవిధంగా విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలు, పరిశోధనా స్థానాలకు విద్యార్థులు, రైతులు వెళ్లేందుకు రవాణా సదుపాయం కల్పించవలసిందిగా కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఉపకుల పతి వినతి పత్రాలు అందించారు.రాజేంద్రనగర్ కళాశాల అసోసియేటెడ్ డీన్ గోవర్ధన్ స్వాగతోపన్యాసం చేశారు. బీసీ సెల్ ఆఫీసర్ ఇన్చార్జ్ సిహెచ్. దామోదర రాజు, బీసీ సెల్ ఏర్పాటు ఆవశ్యకత, లక్ష్యాల గురించి వివరించారు. బోధన సిబ్బంది తరపున ప్రొఫెసర్ ఎం. సుజాత, బోధనేతర సిబ్బంది తరపున బిక్షపతి, పూర్వ విద్యార్థుల తరపున కవిరాజ్, ప్రస్తుతం ఎంఎస్సీ రెండో సంవత్సరం చదువుతున్న భావన మాట్లాడారు. బీసీ సెల్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ సభ అనంతరం అతిథులకి సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెత్తందారి వ్యవస్థను రూపుమాపిన ధీశాలి పండుగ సాయన్న.



**పద్మక్రాంతి, ఆగస్టు 8, మిడ్జిల్ :**

తెలంగాణ సాయుధ పోరాటంలో పెత్తందారి వ్యవస్థను రూపుమాపిన ధీశాలి పండుగ సాయన్న అని పల్లె తిరుపతి అన్నారు.
మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాంలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తరుణంలో చాలా గ్రామాల్లో ఆకలితో అలమటించే సమయంలో ఆహార ధాన్యాలను దోపిడి చేసి పేదలకు తిండి పెట్టేదని గుర్తు చేశారు.
అప్పట్లో ఆకలి తీరాలంటే సాయన్న ఎక్కడో ఒకచోట దారి దోపిడీ చేసి వంటలు వండించి పండుగలు కందూర్లు చేసేదని కొనియాడారు.
ప్రజలకు ఇష్టమైన దసరా, పీర్ల పండుగ ఒకే రోజు కలిసి వచ్చిన ఏడాది జన్మించడంతో అతనిని ప్రజలు పండుగ సాయన్నగా పిలుచుకోవడం మొదలుపెట్టారన్నారు.
ఈ గొప్ప ప్రజా వీరుడు పేరును మహబూబ్నగర్ జిల్లాకు పండుగ సాయన్న జిల్లాగా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పట్నం జంగయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు ఎన్. రాజేశ్వర్, బండారి ప్రశాంత్, పట్నం అంజయ్య, పల్లె శ్రీను, జమ్ములు శివ, పట్నం రమేష్, ఎలికంటి కృష్ణయ్య, ఎస్.కె సుదర్శన్, ఎలకంటి ఆంజనేయులు, ఎలికంటి పరుశురాం, పల్లె అరవింద్, పల్లె లక్ష్మయ్య, వినోద్, బాలకృష్ణయ్య, ఎడ్ల మల్లేష్, పల్లె మౌని రమేష్, రాశికే వెంకటయ్య, కుమార్, పిట్టల సాయి, పట్నం నవీన్, బండారి కిషోర్, గుళ్ళ మల్లేష్, అంతారం శివ, పిట్టల ఆంజనేయులు, ఎస్.కె జనార్ధన్, బండారి పవన్, శ్రీనివాస్ వెంకటయ్య, చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
- జంగోని గూడ పృద్వి కాలనీలో హనుమాన్ దేవాలయం మొదటి వార్షికోత్సవం
- హాజరై ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**కొత్తూరు, 8 ఆగస్ట్ ( పద్మక్రాంతి ప్రతినిధి ):**




ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నందిగామ మండలంలోని అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీ పరిధిలోని జంగోనిగూడెం పృథ్వి కాలనీలో రేవల్లి రాజు శర్మ, కాలనీవాసులు ఆధ్వర్యంలో నవగ్రహ ప్రతిష్టాపన,శ్రీ అభయ ఆంజనేయ హనుమాన్ దేవాలయం మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్సీని కాలనీవాసులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. భక్తి భావం వలన ప్రజల మధ్య సన్నిహితం పెరుగుతుందని, ఈర్ష,ద్వేషం,అసూయ లాంటి దుర్గుణాలు తొలగిపోయి భగవత్ సాహిత్యం వలన మనిషి మనసులో ప్రశాంతత పెరిగి సద్గుణాలు కలుగుతాయని తద్వారా గ్రామస్తులందరి మధ్యాహ్నం మంచి సంబంధాలు ఏర్పడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వంకాయల నారాయణ రెడ్డి, జిల్లెల్ల జనార్దన్ రెడ్డి,విక్రమ్ శర్మ,తుమ్మల జగన్,తుమ్మల నర్సింలు,యువ నాయకుడు శివ చారి,ఆంజనేయులు, సుధాకర్,యాదయ్య,నరేష్, పరమేష్,వెంకట్ రెడ్డి,సాగర్, అనిల్,చందు, శ్రీను,కారే శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ సాగర్ 4గేట్లు తెరిచిన అధికారులు

- మూసి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- హిమాయత్ సాగర్ జలాశయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పద్మక్రాంతి ఆగస్టు 08 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**





బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్ జలాశయంనాలుగు గేట్లను అధికారులు తెరిచారు. గురువారం రాత్రి 10 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఒక గేటును తెరిచారు. ఎగువ నుంచి భారీగా నీరు హిమాయత్ సాగర్ జలాశయంలో చేరడంతో అధికారులు ముందుగా ఒక గేటును తెరిచేందుకు రంగం సిద్ధం చేసి తెరిచారు. కానీ ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీరు మరింత ఎక్కువగా రావడంతో అధికారులు మరో మూడు గేట్లు తెరవడంతో నాలుగు గేట్ల నుంచి దిగువకు నీరు వెళ్తుంది. శుక్రవారం హిమాయత్ సాగర్ జలాశయాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి జలమండలి డైరెక్టర్ సుదర్శన్ తో



కలిసి పరిశీలించారు. అనంతరం సాయంత్రం హైడ్రా కమిషనర్ రంగనాథ్ హిమాయత్ సాగర్ జలాశయాన్ని సందర్శించి పరిస్థితిని జలమండలి అధికారులను అడిగి తెలుసుకున్నారు.హిమాయత్ సాగర్ జలాశయం ఎఫ్.టి.ఎల్ 1763 .50 ఫీట్లు కాగా ప్రస్తుతం 1763. 15 ఫీట్ల నీటి మట్టం మెయింటెన్ అవుతుంది.ఎగువ ప్రాంతం నుంచి 1300 క్యూసెక్కులు జలాశయంలోకి వస్తుండగా అధికారులు 1400 క్యూసెక్కుల నీరు నాలుగు గేట్ల నుంచి దిగువ ప్రాంతమైన మూసీ నదిలోకి వెళుతుంది. మూసి పరివాహక ప్రాంతంలో నివాసముండే ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అందుకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జలాశయాన్ని సందర్శించిన వారిలో జలమండలి డైరెక్టర్ సుదర్శన్, చీఫ్ జనరల్ మేనేజర్ బ్రిజేష్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి శరత్ చంద్ర, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సేవరేజ్ బోర్డు మెయింటెనెన్స్ డివిజన్ నెంబర్ 1, జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ గోవిందరాజు, గండిపేట్ మండల తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి లు ఉన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# ఆవరిస్తున్న క్యుములో నింబస్

■ భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక

హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థిత-ుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి.

మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

■ ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

విశాఖపట్నం,ఆగస్ట్8(పద్మక్రాంతి):




సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస-్తున్నారు. ఇటు-వంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# కెటిఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు





హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ-ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు- లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.

# వరసు సెలవులతో గ్రామాలకు జనాలు

■ ఆర్టీసీ బస్టాండ్లలో పడిగాపులు




హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):

ఈ నెల 9వ తేదీ శనివారం రాఖీ పండుగ నేపథ్యంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు పయనమయ్యారు. దీంతో ఆడబిడ్డలందరూ ఆయా బస్టాండ్లకు చేరుకుంటున్నారు. కానీ సరిపడా బస్సులు లేక ప్రయా-ణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో జిల్లాలకు వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూస్తున్నారు. కానీ బస్సులు సమయానికి రాకపోవడంతో ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. పండుగల వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు- చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. శ్రావణ శుక్రవారం, రేపు రాఖీ పండుగ, ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు కూడా తమ సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు చేరుకోవడంతో ప్రయాణికులతో బస్టాండ్ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులందరూ ఆర్టీసీ అధికారులను ఆరా తీసారు.

# అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

జల్సాలకు అలవాటుపడి గంజాయి అమ్మకాలు

నల్లగొండ,ఆగస్ట్8(పద్మక్రాంతి):

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా గుట్టు-ను నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ పోలీసులు. రట్టు- చేశారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న పది మంది నిందితులను అరెస్టు చేసినట్లు- మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అంతర్‌రాష్ట్ర గంజాయి ముఠా మిర్యాలగూడ ప్రాంతంలో రెండుచోట్ల గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ లక్ష్మయ్య సిబ్బందితో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు గ్రామానికి చెందిన భూక్య హనుమాన్ నాయక్, సింగార కాటం రాజులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 5 కెజిల 200 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు.

మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ సోమనర్సయ్య ఆధ్వర్యంలో నరసరావుపేట జిల్లా, కారంపూడికి చెందిన మద్దూరు చంటిని పట్లుకున్నట్లు- తెలిపారు. వీరి వద్ద నుండి 2 కెజిల 200 గ్రాముల గంజాయిని పట్టు-కుని సీజ్ చేశారు.వీరు గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు-పడి, ఒక గ్రూప్‌గా ఏర్పడి, జల్సాల కోసం ఒడిశా రాష్ట్రానికి చెందిన ఆనంద్‌గురు నుండి గంజాయి కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలో మిర్యాలగూడకు చెందిన షేక్ రియాజ్, మహ్మద్, అర్షత్ అయూబ్, మహమ్మద్ సలీం అక్తర్, మహ్మద్ జునైద్ అతీ, షేక్ అఫ్రోజ్, కుర్ర సందీప్, మహమ్మద్ సోహెల్, మహమ్మద్ నజీరుద్దీన్, బాబా షేక్ సమీర్, మహమ్మద్ సమీర్, ఖానాపురం శరత్ అనే వ్యక్తులు పరిచయం కాగా, వీరు కూడా గంజాయిని బలిమెల నుండి తీసుకువచ్చి అమ్ముతున్నారు. వారినుండి మిర్యాలగూడకు చెందినవారు గంజాయి కొని ఇతరులకు అమ్ముతున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో వీరు రెండు గ్రూపులుగా విడిపోయి బైక్, కారులో మిర్యాలగూడ పట్టణ పరిధిలో కస్టమర్లకు అందజేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు రూరల్, టూటౌన్ పోలీసులు పట్టు-కున్నారు. వారి వద్దనుండి కారు, మూడు మోటార్ సైకిళ్లు, 14 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అందులో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ కేసును ఛేదించిన టూటౌన్ సిఐ సోమ నర్సయ్య, మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ లక్ష్మయ్య, టౌటౌన్ ఎస్‌ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరిరెడ్డి, కానిస్టేబుల్ కూర బాలకృష్ణ, సిబ్బంది అక్బర్ బాషా, లక్ష్మయ్య, రాజశేఖర్, సమాది వెంకన్న, మహేష్, సైదులు, నాగరాజు, రాములు నాయక్‌ను అభినందించారు.

# ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్

■ బీమా ఎగ్గొట్టారని మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):

కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటితరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు. మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటు-ంబాలకు క్షోభను మిగిల్చింది అని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటు-ంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రైతు బీమా, నేతన్నకు బీమా, డ్రైవర్లకు బీమా వంటి ఎన్నో పథకాలతో సబ్బండ వర్ణాల ప్రజల భవిష్యత్తుకు కేసీఆర్ ధీమా అందిస్తే.. ఒక్కో పథకానికి మంగళం పాడి పేద కుటు-ంబాల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తోంది ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం. రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే సెటిల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లేకుంటే డ్రైవర్ల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, ఈ అమానవీయ సర్కార్ మెడలు వంచుతామని కేటీ-ఆర్ హెచ్చరించారు.

# చిత్రీకరణలు ఆపాల్సిందే

■ తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం

సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్ల తో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు- అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో య-ుజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.

# మెడిసిటీ కళాశాలలో గంజాయి కేసు

విద్యార్థులు గంజాయి అమ్ముతున్నట్లు గుర్తింపు

మేడ్చల్,ఆగస్ట్ 8(పద్మక్రాంతి):

వైద్య విద్యార్థులు కూడా గంజాయి మత్తులో పడ్డారు. ఏకంగా సీనియర్లు అమ్మడం, జూనియర్లు దానికి అలవాటు పడడం జరిగింది. మేడ్చల్ మెడిసిటీ- మెడికల్ కళాశాలలో గంజాయి కేసులో కొత్తకోణం బయటపడింది. మూడేళ్లుగా కాలేజీలో చదువుతున్న వైద్య విద్యార్థులు కూడా గంజాయిని విక్రయిస్తున్నట్లు- విచారణలో తేలిందని హైదరాబాద్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీస్ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌పై ఈగల్ పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్‌లో మెడిసిటీ- వైద్య విద్యార్థులు గంజాయి తీసుకున్నట్లు- గురువారం పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ టెస్టులో గంజాయి పాజిటివ్ వచ్చిన పలువురు విద్యార్థుల్ని డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏఎన్‌బీ అధికారులకు మరిన్ని విషయాలు తెలిశాయి. సీనియర్ విద్యార్థులే జూనియర్లకు గంజాయి అలవాటు- చేశారని, వారే వాటిని విక్రయించినట్లు- గుర్తించారు. వైద్య విద్యార్థులకు గంజాయి విక్రయించిన డ్రగ్ పెడ్లర్ బొల్లారానికి చెందిన హరాఫత్ అలీఖాన్‌ను అరెస్టు చేసినట్లు- తెలిపారు. నిందితుడు అలీఖాన్ బీదర్‌కు చెందిన జరీనా బాను నుంచి గంజాయిని కొనుగోలు చేసి.. వైద్య విద్యార్థులకు అమ్ముతున్నట్లు- పోలీసులు చెప్పారు.

# ఫసల్‌బీమా యోజనతో రైతులకు అండ

■ ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

హైదరాబాద్,ఆగస్ట్8(పద్మక్రాంతి):

కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతాంగానికి వెన్నుదన్నగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వేళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే దైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించ కున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్టపోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయే వాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

# బిఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు..







■ గువ్వల బాలరాజు రాజీనామాతో ఒరిగేదేమీ లేదు...

■ మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్...

పద్మక్రాంతి, ఆగస్టు 8 (కల్వకుర్తి ప్రతినిధి):

అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తలే రాష్ట్ర బీఆర్ఎస్ కార్యకర్తలందరికీ ఆదర్శమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.శ్రీనివాస్ గౌడ్.నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాబోయే రోజుల్లో అచ్చంపేటలోని అన్ని మండలాల.గ్రామాల పార్టీ నాయకులను.కార్యకర్తలను కలుస్తా. సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి పార్టీ కోసం కష్టపడి పనిచేయండి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరేద్దాం. అచ్చంపేట స్థానిక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడంతో పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొనడంతో పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు ఈరోజు గురువారం అచ్చంపేట పట్టణంలోని బీకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో అచ్చంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి పార్టీ అధినేత కేసీఆర్ గారి ఆదేశం మే-రకు అచ్చంపేట నియోజకవర్గంలో %దీ=ా% పార్టీ శ్రేణులకు సమన్వయకర్తగా నియోజవర్గంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి అన్ని రకాలుగా అండగా ఉంటానని చెప్పారు, పార్టీలో వ్యక్తులు వస్తుంటారు పోతుంటారు, పార్టీలు మాత్రం శాశ-్వతంగా ఉంటుందని పార్టీనీ కాపాడే శక్తి ఒకే కార్యకర్తలకు మాత్రమే వుంటుంది అని, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఒక బలమైన సంకేతం ఇచ్చారు. ఈ నెల 28వ తేదీ వరకు అచ్చంపేటలో అతిపెద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సభ ఉంటుంది అని, ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారు అని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్,బీరం హర్షవర్ధన్ రెడ్డి,పార్టీ జనరల్ సెక్రటరీ %=ా% ప్రవీణ్ కుమార్,మాజీ జడ్పీ చైర్మన్ శాంతకుమారి, రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్ యాదవ్, ఇంతియాజ్ ఇసాక్, అభిలాష్ రావు, అచ్చంపేట సీనియర్ నాయకులు పోకల మనోహర్, యువ నాయకులు శ్రీకాంత్ బీమా, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్, తులసీరాం గారు, సీనియర్ నాయకులు అమీనొద్దీన్, స్థానిక కౌన్సిలర్లు కుత్బుద్దీన్, రమేష్ రావు, అంతటి శివ, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## విడుదలకు సిద్ధమవుతున్న
# అఖండ-2




నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహ, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధవ-వుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశా-ల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.



# వార్-2.. కూలీ పై సర్వత్రా ఆసక్తి
## హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్

ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపేనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.




# లారెన్స్ బ్రదర్స్ బుల్లెట్ బండి

ట్యాలెంట్ పవర్‌హౌస్‌గా పేరుగాంచిన రాఘవ లారెన్స్, ఆయన తమ్ముడు ఎల్విన్ కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'బుల్లెట్టు- బండి'. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహించారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో, తెలుగు అమ్మాయి వైశాలి రాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సినిమా మేకర్స్ శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి షాట్ నుంచే కథలోకి లాగేసే రీతిలో కట్ చేయబడింది. విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉండగా, శ్యామ్ సిఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీ-జర్ మొత్తానికి ప్రధాన హైలైట్‌గా నిలిచింది.
గతేడాది 'జిగర్తాండా డబుల్ ఎక్స్' సినిమాతో మంచి విజయాన్ని సాధించిన లారెన్స్, ఈ చిత్రంతో కూడా హిట్ కొట్టడం ఖాయమనే హైప్ క్రియేట్ అయ్యింది. మరో విశేషం ఏమిటంటే, రియల్ స్టార్, స్వర్గీయ శ్రీహరి భార్య డిస్కో శాంతి ఈ మూవీతో చాలాకాలం తర్వాత రీ-ఎంట్రీ- ఇస్తున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్ సునీల్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు, అయితే అతని డబ్బింగ్ కొంచెం భిన్నంగా అనిపిస్తోంది. మొత్తానికి మంచి బజ్ క్రియేట్ చేసింది.




# కాంతారా నుంచి కనకవతి పరిచయం

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ -1. 2022లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు- ప్రకటించారు. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.






## మళ్లీ లైన్‌లోకి వచ్చిన అనుపమ పరమేశ్వరన్

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ-్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది.
-టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కంద్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్ట్స్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.

# బుల్లితెరకు స్మృతి రీ ఎంట్రీ

**ఒక్కో ఎపిసోడ్‌కు 14 లక్షల భారీ పారితోషికం**

కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నటి స్మృతి ఇరానీ ప్రస్తుతం ప్రధాన పాత్రలో నటిస్తున్న హిట్ ధారావాహిక 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' తో బుల్లితెరపై రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సీరియల్ కోసం ఆమె ఒక్కో ఎపిసోడ్‌కు రూ.14 లక్షల వరకు పారితోషికం తీసుకున్నట్లు వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. అయితే ఇప్పటికే ఈ విషయంపై సోషల్ మీడియాలో చర్చలు జరగడంతో, స్మృతి ఇరానీ ఈ రెమ్యునరేషన్ గురించి ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. నేనే బుల్లితెరలో అందరికంటే ఎక్కువ పారితోషికం పొందుతున్న నటిని. గతంలో ఈ సీరియల్ ప్రేక్షకాదరణతో పాటు- రేటింగ్ పరంగానూ టాప్ స్థాయిలో ఉండేది. అలాంటప్పుడు నటీ-నటు-లకు కావలసిన మేర పారితోషికం అందించడం సహజం. మేము కాంట్రాక్టర్లతో మాట్లాడుకోని ఒప్పందాలు చేసుకుంటాం. నేను యూనియన్ సభ్యురాలిని కాబట్టి, నాకు కూడా ఒక నంబర్ ఉంటుంది. దాని ఆధారంగా పారితోషికం తీసుకుంటాను. నేను ఇతర నటీనటులను ఓడించానని చెప్పవచ్చు. అందుకే నన్ను చూసి చాలా మంది స్ఫూర్తి పొందుతారు. ఇది కేవలం నటన మాత్రమే కాదు, ఓ బాధ్యత కూడా' అని తెలిపింది. కానీ ఎంత తీసుకుంటుందో నెంబర్ మాత్రం చెప్పలేదు.దాదాపు 25 సంవత్సరాల క్రితం 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ' ధారావాహికలో తులసి పాత్ర ద్వారా స్మృతి ఇరానీ పాపులారిటీని అందుకున్నారు. 2000 జూలైలో ప్రారంభమైన ఈ సీరియల్ 2008 నవంబరు వరకూ విజయవంతంగా ప్రసారం అయింది. ఆ సమయంలో స్మృతి ఇరానీ తులసి పాత్రకు పలు అవార్డులు, విశేషాలాభాలు దక్కించుకున్నారు. ఇక ఇప్పుడు అదే సీరియల్‌కు రెండో భాగంగా 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' జియో సినిమా, స్టార్‌ప్లస్ ఛానెల్లలో ప్రసారం అవుతోంది. ఇక ఈ భారీ పారితోషికంతో స్మృతి ఇరానీ బుల్లితెరపై తన కీ రీ ఎంట్రీ-ని ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారు. అభిమానులు కూడా ఈ సీరియల్‌కు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.